


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )





Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 262 | శనివారం 18- అక్టోబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## భారత్, అఫ్గన్‌తో ఏకకాలంలో రెండు యుద్ధాలకు రెడీ..

### పాక్ మంత్రి ఉత్తర ప్రగల్భాలు



## ఇంత దిగజారి మాట్లాడటం అవసరమా?

### హరీష్ రావుకు సీతక్క కౌంటర్



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ మంత్రులపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కాంట్రాక్టుల్లో వాటాల కోసమే కాంగ్రెస్ నేతల మధ్య తగాదాలు ఏర్పడుతున్నాయని హరీష్ రావు ఆరోపించారు. కమీషన్ల కోసం ఒకరు, కాంట్రాక్టుల కోసం ఒకరు, వాటాల కోసం ఒకరు, అక్రమ వసూళ్ల కోసం, కబ్జాల కోసం ఒకరు అని వర్గాలుగా విడిపోయారు. ఇవాళ కేబినెట్ మీటింగ్ దండుపాళ్యం ముఠా లాగా అయిపోయింది అని హరీష్ రావు విమర్శించారు. అయితే.. హరీష్ రావు వ్యాఖ్యలకు తాజాగా మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు.

## నట్టింట్లో తల్లి మృతదేహం

### నగల కోసం కుమార్తెల కొట్లాట



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** సాధారణంగా ఆడపిల్లలకు కన్నవారి మీద అభిమానం కాస్త ఎక్కువగా ఉంటుంది. పెళ్లై అత్తారింటికి వెళ్లినా సరే.. కన్న వారి కోసం ఆలోచిస్తారు. తమకు చేతనైన రీతిలో ఆదుకుంటారు. అందుకే చాలా మంది తల్లిదండ్రులు కొడుకులు లేకపోయినా బాధపడరు. ఇప్పుడు మనం చెప్పుకోబోయే మాతృమూర్తి కూడా అలానే భావించింది. ఇద్దరూ ఆడపిల్లలే జన్మించినా.. బాధపడలేదు. వారిని అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసి.. మంచి సంబంధాలు చేసి వివాహం చేసింది. ఆ తర్వాత కూడా కుమార్తెలిద్దరికి కూడా కోటి రూపాయల ఆస్తి పంచి ఇచ్చింది.

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ రూ.400 కోట్లు!

- ఖమ్మం జిల్లా నుంచి సింగరేణి ప్రస్థానం ఆరంభం
- బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్‌కు సంహరించాలి



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ రూ.400 కోట్లు చెల్లిస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఖమ్మం జిల్లా నుంచి సింగరేణి ప్రస్థానం ప్రారంభమైందని, నేడు రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి ఎదిగిందని సంతోషం వ్యక్తం చేశారు. సింగరేణికే ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారు.

'తొలిసారి సైంటిఫిక్‌గా రాష్ట్రంలో కులగణన నిర్వహించాం. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించాం. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా పాస్ చేయించాం. 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు మించొద్దని చట్టం చేసింది. బీఆర్ఎస్ తెచ్చిన 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేసింది. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం అడ్డుకుంటోంది. బీజేపీ నైజాం ఏమిటో దేశ ప్రజలకు తెలిసింది. ప్రధాన మంత్రి బీసీ రిజర్వేషన్లపై కలిసేందుకు సమయం కూడా ఇవ్వడం లేదు. జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేశాం. రాష్ట్రంలో ఏకగ్రీవంగా మద్దతు ఇస్తుంటే.. బీజేపీ ఎందుకు అడ్డుకుంటుంది. బీజేపీ వల్ల ఓబీసీలకు అన్యాయం జరుగుతుంది. కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడం వల్ల న్యాయ స్థానాల్లో నిలిచిపోతుంది' అని భట్టి విక్రమార్క మండిపడ్డారు.

'రాష్ట్రంలోని యావత్ ఓబీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీల బంద్ బీజేపీకి వ్యతిరేకంగా జరుగుతున్న బంద్. బంద్‌లో అన్ని వర్గాల వారు మద్దతు ఇవ్వాలని కోరుతున్నా. బిల్లు అమలు జరగకపోవడం రాష్ట్ర బీజేపీ ప్రజాల గుండెకోతగా మిగిలిపోయి ఉంది. బీజేపీ బిల్లు ఆమోదం కోసం కృషి చేస్తే మేము మీ వెనుక నడుస్తాం. అడ్డగోలుగా బీజేపీ నాయకత్వం మాట్లాడుతుంది. బీసీ వర్గాలు అమాయకులు కాదు.. బీసీ రిజర్వేషన్లకు మిగిలిన వర్గాలు కుడా మద్దతు పలుకుతున్నాయి. బీజేపీ పార్టీకి వ్యతిరేకముగా బంద్ జరుగుతుంది. కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలి' అని భట్టి విక్రమార్క కోరారు.


## సైదాబాద్ బాలుర గృహం లైంగిక దాడి కేసులో మరో మలుపు



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** సైదాబాద్‌లోని ప్రభుత్వ వీధి బాలుర గృహంలో లైంగిక వేధింపుల కేసు మరింత కలకలం రేపుతోంది. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు రెహమాన్ (30)పై గురువారం రాత్రి మరో కేసు నమోదైంది. దీంతో అతనిపై నమోదైన కేసుల సంఖ్య మూడుకి చేరింది. పోలీసుల సమాచారం ప్రకారం, ఇప్పటివరకు మొత్తం ఎనిమిది మంది బాలురు బాధితులుగా గుర్తించబడ్డారు.

## నిమ్స్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి..

- ఆపరేషన్ థియేటర్లో విగతజీవిగా అనస్థీషియా వైద్య విద్యార్థి
- నితిన్ మృతిపై తల్లిదండ్రులు అనుమానం
- తప్పుదోవ పట్టిస్తున్న అధికారులు!



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనస్థీషియా వైద్య విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. విద్యార్థి నితిన్ గురువారం రాత్రి విధులకు హాజరుకాగా.. శుక్రవారం ఉదయం ఆపరేషన్ థియేటర్లో విగతజీవిగా పడి ఉన్నాడు.

## బీహార్ ఎన్నికల్లో కీలక ఘట్టం పూర్తి..

### ముగిసిన నామినేషన్ల ప్రక్రియ..

- నవంబర్ 6న తొలి విడత ఎన్నికలు..




**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీహార్ ఎన్నికల్లో కీలక ఘట్టం ముగిసింది. మొదటి విడత ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతలో 121 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. కౌంటింగ్ నవంబర్ 14న జరుగుతుంది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల పర్వం ముగిసింది.

## పోలీసు వ్యవస్థ దిగజారి పోయింది..!

### ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయింది..!

- ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు వ్యవస్థ దిగజారి పోయింది..
- ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయింది..
- వైసీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి ఫైర్




**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు వ్యవస్థ దిగజారి పోయిందని.. ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆరోపించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి.. పోలీసులను ప్రభుత్వ పెద్దలు ఇష్టానుసారం వాడుకుంటున్నారని.. నల్లపాడు పీఎస్ పరిధిలో జరిగిన ఒక హత్య కేసులో మా పార్టీ కార్యకర్తను అరెస్టు చేశారన్నారు.. ంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో వైసీపీ తరపున గట్టిగా నిలబడ్డాడని వీరయ్య అనే తమ పార్టీ కార్యకర్తను అరెస్టు చేశారన్నారు.. మధ్యవర్తినామాలో పోలీసులు ఇష్టానుసారం రాసుకుని సంతకం చేయించుకున్నారన్నారు..

## విద్యాసంస్థలకు సెలవు..



## “హిందూ అమ్మాయిలు జిమ్‌కు వెళ్లొద్దు, ఇంట్లో యోగా చేయాలి..”

- హిందూ మహిళలు జిమ్‌కు వెళ్లొద్దు..
- పెద్ద కుట్ర జరుగుతోంది, ఇంట్లోనే యోగా చేయాలి..
- బీజేపీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు..



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. హిందూ అమ్మాయిలు జిమ్‌కు వెళ్లవద్దని ఎమ్మెల్యే గోపీచంద్ పడాల్కర్ సలహా ఇచ్చారు. బీడ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. కాలేజీకి వెళ్లే హిందూ అమ్మాయిలు జిమ్‌కు వెళ్లకూడదని, ఇంట్లో యోగా సాధన చేయాలని సూచించారు. కుట్ర జరుగుతోందని, ఎవరిని నమ్మాలో వారికి తెలియదని ఆయన అన్నారు.

## రైల్వే స్టేషన్‌లో కొట్టుకున్న ఐఆర్సీటీసీ సిబ్బంది

### రైల్వే మంత్రికి నెటిజన్ల ఫిర్యాదు



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** రైల్వే స్టేషన్‌లో ఐఆర్సీటీసీ సిబ్బంది పొట్టుపొట్టు కొట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దేశ రాజధాని ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్‌లో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఓ ఎక్స్ యూజర్ శుక్రవారం వీడియో పోస్ట్ చేశారు. వైరల్ వీడియో ప్రకారం.. చిన్న కారణంతో మొదలైన వాగ్వాదం ఐఆర్సీటీసీ సిబ్బంది మధ్య పెద్ద గొడవగా మారింది. కొద్దిసేపట్లోనే పరిస్థితి అదుపు తప్పి, ఒకరిపై మరొకరు పిడిగుద్దులు, బెల్ట్‌లు, డస్ట్‌బిన్‌లతో దాడులు చేసుకున్నారు. ఈ ఘటన వందే భారత్ రైలు బయలుదేరే ముందు చోటుచేసుకోవడంతో ప్రయాణికులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

సంఘటనను చూసిన వారు వెంటనే వీడియోలు తీయడం.. కొంత మంది ఆపే ప్రయత్నం చేశారు. తర్వాత ఆర్పీఎఫ్ పోలీసులు, ప్రయాణికులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. సిబ్బంది కొట్టుకోవడానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రైల్వే శాఖ, రైల్వే మంత్రి అశ్వీని వైష్ణవ్‌కు నెటిజన్లు ఫిర్యాదులు చేశారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించినట్లు తెలిసింది. అధికారుల స్పందన కోసం నెటిజన్‌లు ఎదురు చూస్తున్నారు. భారతీయ రైల్వేలో ప్లాట్‌ఫామ్‌పై మంచి ఎంటర్‌టైన్‌మెంట్ కల్పించారని పలువురు నెటిజన్ సెటైర్లు వేశారు.

# బీహార్ ఎన్నికల్లో కీలక ఘట్టం పూర్తి..
## ముగిసిన నామినేషన్ల ప్రక్రియ..




**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీహార్ ఎన్నికల్లో కీలక ఘట్టం ముగిసింది. మొదటి విడత ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతలో 121 స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. కౌంటింగ్ నవంబర్ 14న జరుగుతుంది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల పర్వం ముగిసింది. రేపటి నుంచి నామినేషన్ల పరిశీలన ఉంది. ఈ నెల 20 వరకు నామినేషన్ల విత్ డ్రాకు సమయం ఉంది. 121 స్థానాల్లో సుమారుగా 5 స్థానాల్లో మహాఘట్ బంధన్ భాగస్వామ్య పక్షాల పరస్పర పోరు నెలకొంది. శరద్ యాదవ్ కకుమారుడు శాంతనకు మాధేపూర నుంచి టికెట్ ఇచ్చేందుకు ఆర్జేడీ నిరాకరించింది. తేజస్వీ యాదవ్ మాట తప్పారని శరద్ యాదవ్ కుమార్తె సుభాషిని విమర్శించింది. బీహార్ ఎన్నికల్లో అధికార బీజేపీ , జేడీయూ, చిరాగ్ పాశ్వాన్‌ల ఎల్జేపీ పార్టీలు ఎన్డీయే కూటమికి, ఆర్జేడీ-కాంగ్రెస్ కూటములకు మధ్య పోటీ నెలకొంది. తొలి విడతలో 24 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తోంది. ఇదిలా ఉంటే, ఆర్జేడీ పోటీ చేసే స్థానాలపై ఇప్పటికీ అస్పష్టత నెలకొంది. అధికారికంగా ప్రకటించకుండానే అభ్యర్థులకు ఎన్నికల గుర్తును ఆర్జేడీ కేటాయించింది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థుల ప్రకటనపై క్లారిటీలో ఉంది. దీంతో ప్రచారం, ఎన్నికల సన్నాహాల్లో ఎన్డీయే అభ్యర్థులు నిమగ్నమై ఉన్నారు. ఎన్డీయే నేతల్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమన్వయ పరుస్తున్నారు.

# పోలీసు వ్యవస్థ దిగజారి పోయింది..!
## ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయింది..!


**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు వ్యవస్థ దిగజారి పోయిందని.. ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆరోపించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి.. పోలీసులను ప్రభుత్వ పెద్దలు ఇష్టానుసారం వాడుకుంటున్నారని.. నల్లపాడు పీఎస్ పరిధిలో జరిగిన ఒక హత్య కేసులో మా పార్టీ కార్యకర్తను అరెస్టు చేశారన్నారు.. మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో వైసీపీ తరపున గట్టిగా నిలబడ్డాడని వీరయ్య అనే తమ పార్టీ కార్యకర్తను అరెస్టు చేశారన్నారు.. మధ్యవర్తినామాలో పోలీసులు ఇష్టానుసారం రాసుకుని సంతకం చేయించుకున్నారన్నారు.. ఇది పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని.. నకిలీ మద్యం కేసు గురించి కాశీబుగ్గలో ధర్నా చేశారని.. తమ వారిపై ఏకంగా హత్యాయత్నం కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.. ధర్నా చేస్తే పోలీసుల మీదనే హత్యాయత్నం చేసినట్టు కేసు పెట్టారని.. కోర్టు బెయిల్ ఇస్తుందని ఏకంగా మర్డర్ కేసులు, హత్యాయత్నం కేసులు పెడుతున్నారన్నారు.. కక్ష పూరిత రాజకీయాలతో రాష్ట్రాన్ని శ్మశానంలా మారుస్తున్నారన్నారు.. అలాంటి వారు బుద్ధి మార్చుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బంది పడతారన్నారు.. హైకోర్టు ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తున్నారని.. అలాంటి వారంతా భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు వైసీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి.

# హిందూ అమ్మాయిలు జిమ్‌కు వెళ్లొద్దు
## ఇంట్లో యోగా చేయాలి



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. హిందూ అమ్మాయిలు జిమ్‌కు వెళ్లవద్దని ఎమ్మెల్యే గోపీచంద్ పడాల్కర్ సలహా ఇచ్చారు. బీడ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. కాలేజీకి వెళ్లే హిందూ అమ్మాయిలు జిమ్‌కు వెళ్లకూడదని, ఇంట్లో యోగా సాధన చేయాలని సూచించారు. కుట్ర జరుగుతోందని, ఎవరిని నమ్మాలో వారికి తెలియదని ఆయన అన్నారు. "ఒక పెద్ద కుట్ర జరుగుతోంది, దానిని స్పష్టంగా అర్థం చేసుకోండి. చాలా మంచివాడు లేదా బాగా మాట్లాడే వ్యక్తిని చూసి మోసపోకండి" అని గోపీచంద్ పడాల్కర్ అన్నారు. వేరే వర్గానికి చెందిన వ్యక్తులు హిందూ అమ్మాయిలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. "జిమ్‌లో తన ట్రైనర్ ఎవరు అనే దానిపై ప్రజలు శ్రద్ధ వహించాలి. మహిళలు జిమ్‌కు వెళితే ఇంట్లో వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి. అమ్మాయిలు ఇంట్లో యోగా సాధన చేయాలి. జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వారు మిమ్మల్ని మోసం చేస్తారు. మీకు అన్యాయం చేస్తారు" అని ఆయన అన్నారు. ఎలాంటి ఐడెంటిటీ లేకుండా కాలేజీలకు వచ్చే యువకుల్ని గుర్తించి, లోనికి రానీయకుండా నిరోధించాలని ఆయన అన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయి.

# సైదాబాద్ బాలుర గృహం లైంగిక దాడి
## కేసులో మరో మలుపు



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** సైదాబాద్‌లోని ప్రభుత్వ వీధి బాలుర గృహంలో లైంగిక వేధింపుల కేసు మరింత కలకలం రేపుతోంది. ఈ ఘటనలో ప్రధాన నిందితుడు రెహమాన్ (30)పై గురువారం రాత్రి మరో కేసు నమోదైంది. దీంతో అతనిపై నమోదైన కేసుల సంఖ్య మూడుకి చేరింది. పోలీసుల సమాచారం ప్రకారం, ఇప్పటివరకు మొత్తం ఎనిమిది మంది బాలురు బాధితులుగా గుర్తించబడ్డారు. అయితే వారిలో కొంతమందిని ఇంకా గుర్తించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసు సున్నిత స్వభావం దృష్ట్యా పోలీసులు అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా విచారణ చేపట్టారు. బాధితుల వాంగ్మూలాలు సేకరించడంతో పాటు, గృహంలోని సిబ్బంది, అధికారులు, పర్యవేక్షకులను కూడా విచారిస్తున్నారు. ప్రామిక విచారణలో, రెహమాన్ గత కొంతకాలంగా బాలురపై లైంగిక వేధింపులు చేసినట్లు తేలినట్లు తెలుస్తోంది. ఇటీవల బయటపడిన 13 ఏళ్ల బాలుడిపై జరిగిన దాడి కేసుతో, ఈ వ్యవహారం మరోసారి ప్రజల ఆగ్రహాన్ని రేకెత్తించింది. అధికార వర్గాల సమాచారం ప్రకారం, సైదాబాద్ జైలు గార్డెన్ పరిధిలోని ప్రభుత్వ బాలుర గృహంలో జరిగిన ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది. బాధితులకు కౌన్సిలింగ్‌తో పాటు రక్షణ చర్యలు చేపట్టినట్లు, మరియు మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని పోలీసులు పేర్కొన్నారు. "ఈ కేసు అత్యంత సున్నితమైనది. బాధితుల మనసుకు మరల నష్టం కలగకుండా జాగ్రత్తగా విచారణ జరుపుతున్నాం," అని సీఐ చంద్రమోహన్ పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రజా సంస్థలు, బాలల సంక్షేమ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. చైల్డ్ హోమ్‌లపై కఠిన పర్యవేక్షణ ఉండాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# విద్యాసంస్థలకు సెలవు..
## ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ సీఎస్



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 21 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. 22న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. 24 వరకు ఉపసంహరణకు గడువు ఉంది. నవంబర్ 11న పోలింగ్, 14 కౌంటింగ్ చేయనున్నారు. సెలవు రోజులు మినహా మిగిలిన పనిదినాల్లో నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. కార్యాలయంలో నేరుగా లేదా.. డిజిటల్ విధానంలో దాఖలు చేసే అవకాశం కల్పించారు.

# నట్టింట్లో తల్లి మృతదేహం
## నగల కోసం కుమార్తెల కొట్లాట

మొదటి పేజీ తరువాయి

మిగిలిన నగదు, బంగారాన్ని తన దగ్గర పెట్టుకుంది. ఇదిలా ఉండగా మూడు రోజుల క్రితం ఆమె చనిపోయింది. ఎంతో ప్రేమగా పెంచి పెద్ద చేయడమే కాక.. కోటి రూపాయలు ఆస్తి పంచిస్తే.. చివరకు ఆ తల్లికి అంత్యక్రియలు చేయడానికి కుమార్తెలిద్దరికి చేతులు రాలేదు. పోటీలు పెట్టుకుని తల్లి మృతదేహాన్ని మూడు రోజుల పాటు అలానే ఉంచారు. చివరకు పోలీసులు ఎంట్రీ ఇవ్వడంతో.. అంత్యక్రియలు నిర్వహించారు. ఆస్తి కోసం అమ్మని వదిలేసిన ఆ కుమార్తెల మీద గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషాదకర సంఘటన సూర్యాపేట జిల్లా, ఆత్మకూరు(ఎస్) మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పొదిల నరసమ్మ(85)కు వెంకటమ్మ, కళమ్మ అని ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త కొన్నాళ్ల క్రితమే చనిపోగా.. ఆమె ఒంటరిగా ఉండేది. ఈ క్రమంలో తన దగ్గరున్న ఆస్తిలో కుమార్తెలకు కోటి రూపాయల మేర పంచి ఇచ్చింది. మిగతా నగదు, బంగారాన్ని తన వద్దే ఉంచుకుంది. ఇదిలా ఉండగా.. కొన్ని రోజుల క్రితం నరసమ్మ అనారోగ్యం పాలైంది. ఈక్రమంలో తన దగ్గర ఉన్న డబ్బు, బంగారాన్ని చిన్న కుమార్తె కళమ్మ వద్ద దాచింది. అనారోగ్యానికి చికిత్స తీసుకుంటూ.. మూడు రోజుల క్రితం తుది శ్వాస విడిచింది.

అయితే కన్నతల్లికి అంత్యక్రియలు చేయాల్సిన కుమార్తెలు.. మిగిలిన ఆస్తి కోసం ఒకరిని ఒకరు దూషించుకోవడం ప్రారంభించారు. చనిపోవడానికి ముందు తల్లి.. కళమ్మ వద్ద దాచిన మొత్తంతో అంత్యక్రియలు నిర్వహించాలని పెద్ద కుమార్తె వెంకటమ్మ భావించింది. అదే విషయాన్ని చెల్లికి చెప్పింది. కానీ కళమ్మ అందుకు ఒప్పుకోలేదు. ఎంత దారుణం అంటే తల్లి మృతదేహం వద్దకు వస్తే అంత్యక్రియల ఖర్చు భరించాల్సి వస్తుందని భావించి.. డెడ్‌బాడీ వద్దకు కూడా రాలేదు కళమ్మ.

ఇటు వెంకటమ్మ కూడా తనకేం సంబంధం లేదని వదిలేసింది. అలా అక్కాచెల్లెళ్ల గొడవ కారణంగా మూడు రోజులుగా తల్లికి అంత్యక్రియలు చేయకుండా.. ఆమె మృతదేహాన్ని ఇంటి వద్దే ఉంచారు. స్థానికులు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. చివరకు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని కుమార్తెలిద్దరితో మాట్లాడి.. అంత్యక్రియలు పూర్తి చేయించారు. వీరి ప్రవర్తన చూసిన గ్రామస్తులు.. కోటి రూపాయల ఆస్తి పంచినా.. కాటికి పంపేందుకు ఖర్చు చేయడానికి వీరికి మనసు రాలేదు.. ఇలాంటి పిల్లలు ఎవరికి ఉండకూడదు అని చర్చించుకుంటున్నారు.

# ఇంత దిగజారి మాట్లాడటం అవసరమా?..
## హరీష్ రావుకు సీతక్క కౌంటర్



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ మంత్రులపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కాంట్రాక్టుల్లో వాటాల కోసమే కాంగ్రెస్ నేతల మధ్య తగాదాలు ఏర్పడుతున్నాయని హరీష్ రావు ఆరోపించారు. కమీషన్ల కోసం ఒకరు, కాంట్రాక్టుల కోసం ఒకరు, వాటాల కోసం ఒకరు, అక్రమ వసూళ్ల కోసం, కబ్జాల కోసం ఒకరు అని వర్గాలుగా విడిపోయారు. ఇవాళ కేబినెట్ మీటింగ్ దండుపాళ్యం ముఠా లాగా అయిపోయింది అని హరీష్ రావు విమర్శించారు. అయితే.. హరీష్ రావు వ్యాఖ్యలకు తాజాగా మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. నిన్న కేబినెట్ సమావేశంలో ఎలాంటి రాద్ధాంతం జరుగలేదు. కేబినెట్‌లో మంత్రుల మధ్య వివాదం తలెత్తిందని ఆరోపించడం కాదు.. దమ్ముంటే హరీష్ రావు నిరూపించాలి. కేబినెట్‌లో ప్రజా సమస్యలే ఎజెండాగా చర్చ జరిగింది. ప్రభుత్వంపై బురదజల్లాలని హరీష్ రావు దిగజారి మాట్లాడుతున్నారు. ఇంత దిగజారి మాట్లాడటం అవసరమా? అని హరీష్ రావుకు సీతక్క కౌంటర్ ఇచ్చారు.

# నిమ్స్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థి
## అనుమానాస్పద మృతి..



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనస్థీషియా వైద్య విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. విద్యార్థి నితిన్ గురువారం రాత్రి విధులకు హాజరుకాగా.. శుక్రవారం ఉదయం ఆపరేషన్ థియేటర్లో విగతజీవిగా పడి ఉన్నాడు. ఆసుపత్రి సిబ్బంది సమాచారంతో పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మెదక్ జిల్లాకు చెందిన గిరిజన బిడ్డ నితిన్ మృతిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏం జరిగిందో తెలియదు అంటూ నిమ్స్ అధికారులు విషయాన్ని గోప్యంగా ఉంచడానికి మీడియాను అన్నివిధాలుగా తప్పుదోవ పట్టిస్తున్నారు.

ఎవరో తమ బిడ్డను పొట్టనబెట్టుకుంటే.. ఆత్మహత్య చేసుకున్నట్లుగా చిత్రీకరించే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని ఆరోపిస్తూ నితిన్ తల్లిదండ్రులు, బంధువులు నిమ్స్ హాస్పిటల్ వద్ద ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వాస్తవమేంటో బయటపెట్టాలని జూనియర్ డాక్టర్లు, నితిన్ సహచరులు, మిత్రులు డిమాండ్ చేస్తున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి గారు.. మీ సొంత ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యార్థి మృతిపై వెంటనే స్పందించాల్సిన అవసరముంది, ఎలా నితిన్ మృతి చెందాడు తెలుసుకుని ప్రకటన చేయాలంటూ మృతుడి బంధువులు, స్నేహితులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎలక్ట్రీషియన్‌తో కలిసి యజమాని ప్లాన్..
## అద్దె ఇంట్లోని బాత్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరాలు, చివరికి..!



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఎలక్ట్రీషియన్‌తో కలిసి ఓ ఇంటి యజమాని మాస్టర్ ప్లాన్ వేశాడు. అద్దె ఇంట్లోని బాత్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరా ఏర్పాటు చేశారు. బల్బు హోల్డర్‌లో సీక్రెట్ కెమెరా గమనించిన అద్దెకుంటున్న దంపతులు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. అద్దెదారులిచ్చిన ఫిర్యాదుతో పోలీసులు యజమానిని అరెస్ట్ చేశారు. విషయం తెలుసుకున్న ఎలక్ట్రీషియన్ మాత్రం పరారీలో ఉన్నాడు. ఈ ఘటన హైదరాబాద్ నగరం మధురానగర్‌లో చోటుచేసుకుంది.

మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం%ో% జవహర్‌నగర్‌లోని అశోక్ నివాసంలో ఓ జంట అద్దెకుంటున్నారు. ఇటీవల బాత్‌రూమ్‌లో బల్బు పనిచేయకపోవడంతో అద్దెకుంటున్న దంపతులు యజమాని అశోక్‌కు చెప్పారు. అక్టోబర్ 4న ఎలక్ట్రీషియన్ చింటూని ఇంటికి పిలిపించిన అశోక్ బల్బు సెట్ చేయించాడు. అయితే చింటూ, అశోక్ కలిసి బల్బుతో పాటు హోల్డర్‌లో సీక్రెట్ కెమెరాను అమర్చారు. అక్టోబర్ 13న సీక్రెట్ కెమెరాను దంపతులు గుర్తించారు. ఇంటి యజమాని అశోక్‌కి చెప్పడంతో బల్బును మార్చేశాడు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. ఎలక్ట్రీషియన్ పగబడతాడని బెదిరించాడు. ఇంటి యజమాని అశోక్‌పై అనుమానం రావడంతో అద్దెకుంటున్న దంపతులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసుకుని అశోక్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో అశోక్ అసలు విషయం చెప్పాడు. పరారీలో ఉన్న ఎలక్ట్రీషియన్ చింటూ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# కూతురి సహాయంతో భర్తను హత్య చేసిన భార్య



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో దారుణం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న భర్తను భార్య హతమార్చింది. కూతురి సహాయంతో భర్త మెడకు చీర బిగించి హత్య చేసింది. ఆపై పోలీసులకు ఫోన్ చేసి తన భర్తను చంపేశానని చెప్పింది. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో మృతుడి తల్లిదండ్రులు కన్నీటిపర్యంతం అయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం

ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలకు చెందిన అశోక్, యాదలక్ష్మిలు 14 ఏళ్ల కింద ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో పనిచేస్తూ.. వారానికి ఒకసారి అశోక్ ఇంటికి వెళ్లేవాడు. యాదలక్ష్మి పెద్దపెండ్యాలలో కూలీ పనులు చేస్తూ.. పిల్లల్ని చూసుకుంటోంది. అశోక్ దసరా పండగ కోసం పెద్దపెండ్యాలలోని ఇంటికి వెళ్ళాడు. ఆ సమయంలో భార్య ప్రవర్తనతో అనుమానం వచ్చింది. వివాహేతర సంబంధం పెట్టుకుందని తెలిసి భార్యతో గొడవపడ్డాడు.

అశోక్ మద్యం మత్తులో ఇంటికి వచ్చి యాదలక్ష్మితో గొడవ పడేవాడు. రాత్రి కూడా ఇద్దరు గొడవ పడ్డారు. మద్యం మత్తులో ఉన్న భర్త మెడకు కూతురి సహాయంతో చీర బిగించి భార్య హత్య చేసింది. ఆపై పోలీసులకు ఫోన్ చేసి తన భర్తను చంపేశానని సమాచారం ఇచ్చింది. మృతుడు అశోక్ తండ్రి వెంకటయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అశోక్ చెల్లెలు తన వదినపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అభంశుభం తెలియని తన అన్నను అన్యాయంగా పొట్టన పెట్టుకుందని, యాదలక్ష్మిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.

# భార్య మీద కోపం.. అత్తింటికి నిప్పు పెట్టిన భర్త..

**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** భార్య మీద కోపంతో అత్తింటికి నిప్పు పెట్టాడు ఓ వ్యక్తి.. ఈ ఘటన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం ఎల్లా పటార్‌లో చోటు చేసుకుంది. ఎల్లాపటార్‌కు చెందిన షమాబీకి జైనూర్ మండల కేంద్రానికి చెందిన ముజాహిద్ బేగ్‌తో 9 నెలల కిందట వివాహం జరిగింది. తనకు పెళ్లి ఇష్టం లేదంటూ ముజాహిద్.. షమాబీతో తరుచూ గొడవ పడేవాడు. తాజాగా ఎల్లాపాటార్ వచ్చి మళ్ళీ భార్యతో గొడవపెట్టుకున్నాడు.. గొడవ ఒక్కసారిగా పెరిగింది. దీంతో అత్తింట్లోకి వెళ్లి గ్యాస్ సిలిండర్ పైపు లీక్ చేశాడు. వెంటనే నిప్పటించి అక్కడి నుంచి పరారయ్యాడు. ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రేమిస్తున్నాని వేధించి ఫొటోలు గ్రామంలో అంటించిన నేరస్థుడికి మూడేండ్ల జైలు శిక్ష



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** ప్రేమిస్తున్నానని బాలిక వెంటపడి, ఇరువురూ దిగిన ఫొటోలు గ్రామ బొడ్రాయి వద్ద పెట్టి పరువు తీసిన యువకుడికి నల్లగొండ జిల్లా అదనపు-2 వ, ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి రోజా రమణి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించారు. అనుముల మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక 2018లో నల్లగొండలోని గవర్నమెంట్ కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ఈ క్రమంలో కనగల్ మండలం కురంపల్లి గ్రామానికి చెందిన వరికుప్పల ప్రేమ్ కృష్ణ ప్రేమిస్తున్నానని వెంటపడేవాడు. ఇంటర్ పూర్తిచేసుకుని తమ స్వగ్రామానికి బాలిక వెళ్లింది. ప్రేమ్ కృష్ణ బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేస్తూ వేధించేవాడు.

అనంతరం ఇరువురూ దిగిన ఫొటోలు గ్రామంలో బొడ్డురాయి దగ్గర అంటించాడు. దీంతో బాలిక తల్లిదండ్రులు పరువు పోయిందని భావించారు. సదురు బాలిక నల్లగొండ వన్ టౌన్ పోలీస్టేషన్ ఫిర్యాదు చేసింది. పోలీసులు క్రైం నెంబర్ 132/2018 ఎస్సీ నెంబర్ 170/2019 యూ/ఎస్ 354,354(డీ)(ఐ), 342, 323, 506 ఐపీసీ, సెక్షన్ 12 ఆఫ్ పోక్సో చట్టం-2012 ప్రకారం నిందితుడిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసిన అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.

కేసు వాయిదాలపై నడుస్తూ శుక్రవారం ఫైనల్‌కు వచ్చింది. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జడ్జి ప్రేమ్ కృష్ణకు మూడేండ్ల జైలు, రూ.5వేలు జరిమానా విధించారు. నిందితుడికి శిక్షపడాటానికి సహకరించిన పోలీసులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్, బరోసా లీగల్ ఆఫీసర్ ఎం. కల్పన, అనుసంధాన అధికారులు పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్, తదితరులను ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# భారీగా రేషన్ బియ్యం పట్టివేత



**న్యూస్ డెస్క్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** మాక్లూర్ మండలం మామిడిపల్లి శివారులో గల వైభవ్ రైస్ మిల్లులో అక్రమంగా ఉన్న రేషన్ బియ్యాన్ని గుర్తించినట్టు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. స్పెషల్ బ్రాంచి పోలీసుల సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం దాడి చేసి దాదాపు 385 క్వింటాల్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. వీటి విలువరూ. 11,55,600 గా ఉన్నట్లు వెల్లడించారు. ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి అమ్రాద్ గ్రామంలోని వెంకటేశ్వరా రైస్ మిల్లులో బియ్యాన్ని భద్రపరిచ్చినట్లు చెప్పారు. నిందితులు ఎల్లయ్య, సంజీవ్, రైస్ మిల్ యజమాని నాగేష్, బాలాజీ, డ్రైవర్ సోహెల్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## లైసెన్స్ డ్ సర్వేయర్ ఫలితాలపై అభినందనలు



**ఖమ్మం టౌన్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** భూసర్వే, భూసంబంధిత రికార్డుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి. శ్రీనివాసులు లైసెన్స్ సర్వేయర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వే రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, క్రమశిక్షణ, మరియు ప్రామాణికతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. లైసెన్స్ పొందిన ప్రతి సర్వేయర్ తమ సేవల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని పిలుపునిచ్చారు. శాఖలో జరిగిన కార్యక్రమంలో విజయవంతమైన అభ్యర్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, కార్యక్రమం మొత్తం సమర్థవంతంగా నిర్వహించినందుకు అసిస్టెంట్ డైరెక్టర్ డి. శ్రీనివాసులుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్వే విభాగంలోని సిబ్బంది, లైసెన్స్ పొందిన అభ్యర్థులు, మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమం లో సర్వే శాఖ సిబ్బంది మరియు లైసెన్స్ పొందిన సర్వేయర్లు దారగని వీరబాబు, పరిటాల నాగరాజు, ఆడెపు కృష్ణ మోహన్, కొత్తపల్లి రమేష్, లావణ్య, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ అమలు చేయకపోతే బీసీల సత్తా చూపుతాం

### 18న జరిగే బంద్ ను జయప్రదం చేయండి
### బంద్ సన్నాహక సమావేశం లో వక్తలు




**ఖమ్మం టౌన్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీసీ ల కు 42శాతం రిజ్వేషన్లను అమలు చేయకపోతే బీసీ ల సత్తా చూపుతామని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఖమ్మం లో బీసీ నాయకులు ఆర్జేసి కృష్ణ ఆద్వర్యంలో 18న జరిగే బీసీ ల బంద్ సన్నాహక సమావేశం , నగరంలో బంద్ విజయవంతానికిర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అఖిల పక్ష పార్టీల నాయకులు మట్లాడుతూ బిల్లుకోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి సాధించాలన్నారు.మేమెంతో మాకంత వాటా,రాజకీయ , విద్యా , ఉద్యోగ , ఉపాధిలలో 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని నినాదం తో పోరాడాలన్నారు. బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి చట్టసభలో స్థానిక సంస్థల రిజర్వేషన్ లో అమలు చేసి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల తెలంగాణా ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమం తరహా లోనే మరో ఉద్యం తప్పదని హెచ్చరించారు.18న జరిగే బంద్ లో భాగంగా ఆర్టీసీ డిఎం కార్యాలయం ముందు ఆందోళలో పాల్గొనాలని కోరారు, పాత బస్టాండ్ నుండి వన్, టు,త్రీ టౌన్ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించి అంబేత్కర్ విగ్రహం వద్ద ముగించాలని తీర్మానించారు.ఈ కార్యక్రమాల్లో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ,సీపీయం, టీడీపీ,ఎం.ఎల్ మాస్ లైన్,ఎన్ డి,కాంగ్రెస్ నాయకులు యర్రా శ్రీనివాసరావు, వై.విక్రమ్, మేకల శ్రీను, కూరపాటి వెంకటేశ్వర్లు, రాఘవులు, అశోక్,శ్రీనివాస్,వీరభద్రమ్, బీసి సంఘాల నాయకులు మేకల సుగుణా రావు, బోమ్మా రాజేశ్వర రావు, కురాకుల నాగభూషణం, కత్తి నెహ్రూ,పెరుగు వెంకట రమణ,షేకీనా,తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల కై నేడు బంద్

### తెలంగాణ ఉద్యోగుల జేపీసీ సంపూర్ణ మద్దతు



**హైదరాబాద్ బ్యూరో, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకై బీసీ సంఘాల పిలుపుతో శనివారం చేపట్టే రాష్ట్ర బంద్కు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలిపింది. శుక్రవారం వివిధ విభాగాలలోని బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డిని, ఇతర జేఏసీ నాయకులను కలిసి బంద్కు మద్దతు కోరడం జరిగింది. ఈమేరకు నేడు జరిగే రాష్ట్ర బంద్కు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. లచ్చిరెడ్డిని కలిసిన వారిలో స్టేట్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్గౌడ్, వాటర్ వర్క్స్ డిపార్టుమెంట్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజువర్మ, మెడికల్ అండ్ హెల్త్ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వారాల శ్రీనివాస్, తదితరులున్నారు.

## బీసీ బంద్ కు మద్దతు ప్రకటించిన లింగాల రవికుమార్



**ఖమ్మం టౌన్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రేపు నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్ కు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ప్రజాసంఘాల చైర్మన్ లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు బందు జయప్రదం చేయాలని కోరుతూ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఖమ్మం అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో లింగాల రవికుమార్ పాల్గొని మద్దతు ప్రకటించారు స్వచ్ఛందంగా బందుకు మద్దతు ప్రకటించాలని విద్య ఉద్యోగ వ్యాపార సంస్థలకు మరియు ప్రభుత్వ సంస్థలకు లింగాల విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పలు సంఘాల నేతలు పాల్గొని మద్దతు ప్రకటించారు.

## ఏరుగట్ల డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేయండి

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నేతలు
- ఫిర్యాదుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్
- బాధితులకు న్యాయం చేస్తానని హామీ



**ఖమ్మం బ్యూరో, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గం, పెనుబల్లి మండలం, ఏరుగట్ల గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ నాయకులు గళమెత్తారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి, జాయింట్ కలెక్టర్ పీ. శ్రీనివాస రెడ్డికి ఫిర్యాదు చేశారు. బీజేపీ బృందం విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించి, బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్రూమ్స్ కోసం ఎవరైతే తమ స్థలాలను ఇచ్చారో, ఆ 15 మందికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ డబుల్ బెడ్రూమ్స్ కేటాయిస్తామని తెలిపారు. మిగిలిన ఇళ్లు కూడా కేవలం అర్హులైన లబ్ధిదారులకే అందజేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, జిల్లాలో ఎక్కడైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు తేలితే, వాటిని వెంటనే రద్దుచేసి, అర్హులకు కేటాయిస్తామని కలెక్టర్ బీజేపీ బృందానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ఏరుగట్ల గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కూడా జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు కలెక్టర్ను ప్రత్యేకంగా కోరారు. ఇదే విషయంపై బీజేపీ నాయకులు జాతీయ స్థాయిలో కూడా ఫిర్యాదు చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచంద్ర రావుకి, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ శ్రీ హుస్సేన్ నాయక్కి ఫిర్యాదు అందించగా, వారు ఇరువురు సానుకూలంగా స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు విజయరాజ్, మండల అధ్యక్షుడు బుర్ర నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరిణి వీరంరాజు, సుదర్శన్ మిశ్రా, మట్టా ప్రసాద్, పడిగల మధుసూదన్, పర్సా రాంబాబు, ఏరుగట్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బి.సి.ల హక్కుల సాధనకు అందరూ ఐక్యమవ్వాలి

### నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం టౌన్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** బి.సి.ల హక్కుల సాధన కోసం జరుగుతున్న అక్టోబర్ 18వ తేదీ 'తెలంగాణ బంద్' కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదని, ఇది ప్రజాస్వామిక పోరాటమని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఈ బంద్ను ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ బంద్కు మద్దతు కోరుతూ గురువారం నాడు ఖమ్మంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల అక్టోబర్ 18వ తేదీన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బి.సి. సంఘాలు, కుల సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీలు, బహుజన సంఘాలు, సామాజిక శక్తుల సహకారంతో బంద్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. "బి.సి.ల పక్షాన బీజేపీ ఎప్పుడూ నిలబడి ఉంది. రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ఈ రాష్ట్ర బంద్కు ఖమ్మం జిల్లా ప్రజలు, పార్టీ కార్యకర్తలు, సంఘాలు పూర్తి సహకారం అందించాలని మనవి చేస్తున్నాను," అని నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. బి.సి. సంఘాలు కూడా ఈ బంద్ను శాంతియుతంగా, ప్రజాస్వామిక పద్ధతిలో నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. అన్ని వర్గాల ప్రజలు, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు బంద్ విజయవంతానికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, నాయకులు ఆర్ వి ఎస్ యాదవ్, జ్వాలా నరసింహారావు, అల్లిక అంజయ్య, నక్క రవి గౌడ్, రుద్రగాని మాధవ్ గౌడ్, ఆర్ జె సి కృష్ణ, కూరాకుల నాగభూషణం, బొమ్మ రాజేశ్వరరావు, పి వెంకటరమణ, కత్తి నెహ్రూ, మేకల సుగుణ రావు, కొత్తకొండ శ్రీలక్ష్మి, ములకలపల్లి సంగమేశ్వర రావు,పి స్వర్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూసఫ్ గూడలో ఎంపీ రావన్న ప్రచారం



**హైదరాబాద్ బ్యూరో, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్,పుస్తె శ్రీకాంత్, కార్పోరేటర్ రాజ్ కుమార్ పటేల్ తదితర ప్రముఖులతో కలిసి యూసఫ్ గూడలో కాలినడకన ఎన్నికల ప్రచారం చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు ఘన విజయం చేకూర్చాల్సిందిగా కోరుతూ గురువారం సాయంత్రం కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియం పోచమ్మ తల్లి గుడి ఎదురుగా ఉన్న రోడ్డులో, లక్ష్మీనరసింహా నగర్,గణపతి కాంప్లెక్స్, యూసఫ్ గూడ హరిజన బస్తీ తదితర చోట్ల కాలినడకన విస్తృత ప్రచారం చేశారు.సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు మైనారిటీలు, మహిళలతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఎంపీ రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి తదితర ప్రముఖులు గల్లీగల్లీ తిరుగుతూ,గడపగడపకు వెళ్లి వ్యాపారస్తులు, మెకానిక్స్, గృహిణులు,యువతకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముద్రించిన కరపత్రాలు, కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు.మహిళా నాయకురాళ్లు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి సునీత కారు గుర్తుకే ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి లకు ఆత్మీయ స్వాగతం పలికి శాలువాలు, కండువాలతో సత్కరించారు.ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు ఆజామ్ అలీ, ఫయీమ్, మంగళారపు లక్ష్మణ్, వాసాల వెంకటేష్, పర్వతం సతీష్, పవన్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","అమర్ హై అమర్ హై మాగంటి గోపన్న అమర్ హై","కారు గుర్తుకే మన ఓటు","గెలిపిద్దాం గెలిపిద్దాం బీఆర్ఎస్ అభ్యర్థి సునీతమ్మను గెలిపిద్దాం"అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఆ తర్వాత ఎంపీ రవిచంద్ర పోలింగ్ స్టేషన్ల ఇంఛార్జీలతో సమావేశమై ప్రచారం జరిగిన తీరును సమీక్షించారు.

## మాజీ మంత్రులతో కలిసి ఎంపీ వద్దిరాజు ప్రెస్ మీట్



**హైదరాబాద్ బ్యూరో, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే మాణిక్ రావు,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.మాజీ మంత్రి, సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగయ్య తదితరులు హాజరయ్యారు.

## స్మార్ట్ కిడ్జ్ లో దీపావళి సంబురాలు



**ఖమ్మం ఎడ్యుకేషన్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా దీపావళి సంబురాలను ఆనందోత్సవాలతో నిర్వహించారు. తొలుత పాఠశాల చిన్నారులు లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు పర్యావరణ అనుకూల బాణా సంచాలను కాల్చి వేడుకలు నిర్వహించారు. పాఠశాల చిన్నారులంతా బాణా సంచాల వెలుగులలో ఉత్సాహంగా గడిపారు. పాఠశాలలో ప్రమిదలను వెలిగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ దీపావళి సంబురాలను పర్యావరణ అనుకూలంగా జరుపుకోవాలని తెలిపారు. బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లల పక్కనే ఉండి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పర్యవరణాన్ని పరిరక్షించే విధంగా జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ దీపావళి అందరి ఇళ్లలో వెలుగులు తీసుకొని రావాలని



ఆకాంశించారు. సంస్కృతి,సంప్రదాయాలని భావితరాలకి అందించటంలో స్మార్ట్ కిడ్జ్ ఎప్పుడు ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బంద్ ను విజయవంతం చెయ్యండి-ఎంపీ రవిచంద్ర పిలుపు



**హైదరాబాద్ బ్యూరో, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీసీ రిజర్వేషన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ నేడు (శనివారం)జరుపతలపెట్టిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర సబ్బండ వర్గాలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తామంటూ బీసీల ఓట్లు దండుకుని కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రెస్ 140 ఏళ్ల చరిత్రంతా కూడా మోసపూరితం, ద్రోహపూరితం అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో అవకాశాలు ఉండి కూడా కాంగ్రెస్ పార్టీ ఏ బీసీ నాయకుడిని ముఖ్యమంత్రిని చేయకపోవడాన్ని ఆయన గుర్తు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఆర్భాటంగా హామీలిచ్చి, మాయమాటలు చెప్పి బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు మొండి చెయ్యి చూపుతున్నారని కాంగ్రెస్ నేతల వైఖరిని ఆయన నిలదీశారు. పార్లమెంటులో చట్టం చేయడం, రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చడం ద్వారానే 42% రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా చెబుతూ వస్తున్నదన్నారు. మంత్రివర్గంలో సముచిత స్థానం ఇవ్వకుండా, ఇచ్చిన హామీ మేరకు వార్షిక బడ్జెట్ లో 20వేల కోట్లు కేటాయించకుండా, రిజర్వేషన్స్ పెంచకుండా కాంగ్రెస్ పాలకులు చేస్తున్న మోసాన్ని సబ్బండ వర్గాలు గుర్తించాయని ఎంపీ వద్దిరాజు చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో బీసీలకు అన్ని రంగాలలో సముచిత గౌరవం లభించిందన్నారు. తనతో పాటు మరో నలుగురు బీసీ నాయకులు కే.కేశవరావు, డీ.శ్రీనివాస్, బండా ప్రకాష్ ముదిరాజ్, బడుగుల లింగయ్య యాదవ్ లను పెద్దల సభ రాజ్యసభకు పంపి గౌరవించారని పేర్కొన్నారు. తెలంగాణ మొట్టమొదటి అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనాచారి, కౌన్సిల్ ఛైర్మన్ గా స్వామి గౌడ్, హైదరాబాద్ మహా నగరానికి మేయర్లుగా బొంతు రాంమోహన్, విజయలక్ష్మీలను నియమించడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు. అలాగే,మహిళలతో పాటు బీసీలకు చట్ట సభల్లో 33 శాతం చొప్పున రిజర్వేషన్స్ అమలు చేయాలని కోరుతూ కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేశారని ఆయన వివరించారు. రిజర్వేషన్స్ పెంచిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని, పార్టీల పరమైన రిజర్వేషన్లు బీసీలకు ఆమోదయోగ్యం కాదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఆయన తెలిపారు. రిజర్వేషన్స్ పెంపుదల విషయంలో కాంగ్రెస్ చేసిన, చేస్తున్న మోసాలను ఎండగడుతూ, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం జరుప తలపెట్టిన రాష్ట్ర బంద్ లో భాగస్వాములై విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు మున్నూరు కాపులతో పాటు సబ్బండ వర్గాలకు పిలుపునిచ్చారు. ఈ బంద్ కు సంపూర్ణ సహకారం అందించాల్సిందిగా ఆర్టీసీ కార్మికులు, విద్యా సంస్థలు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, సినిమా టాకీసుల యాజమాన్యాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి కార్మికులకు 400 కోట్ల రూపాయల బోనస్

## ● మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**ఖమ్మం బ్యూరో, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** సింగరేణి కార్మికులకు దీపావళి కానుకగా 400 కోట్ల రూపాయల బోనస్ ప్రకటిస్తున్నాం దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటన పట్ల రాష్ట్ర ప్రభుత్వం తరపున సంతోషం వ్యక్తం చేస్తున్నాను అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు. అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు పయనిస్తూ చెడుపై మంచి విజయం సాధించాలని కోరుకుంటూ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలతో వెలుగులు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఓబీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడానికి కట్టుబడి ఉంది. 100 సంవత్సరాల పైబడి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ సర్వే నిర్వహించాం. సర్వే వివరాలు తో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపాము. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 సంవత్సరంలో స్థానిక ఎన్నికల సమయంలో స్థానిక సంస్థలలో 50% పెంచకుండా క్యాబ్ విధిస్తూ చట్టం తీసుకువచ్చింది. ఆ చట్టాన్ని తొలగిస్తూ ఆర్డినెన్స్ ఇచ్చాం. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపాము అని డిప్యూటీ సీఎం అన్నారు. బీసీ రిజర్వేషన్ ల పై క్యాబినెట్ తీర్మానం చేసాం, సర్వే నిర్వహించాం, డేడికేషన్ కమిషన్ను నియమించాం, అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపాం ఇలా అన్ని దశల్లో అవసరమైన చర్యలు చేపడితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొన్ని నెలలుగా బీసీ చట్టం అమల్లోకి రాకుండా అడ్డుకుంటుంది అని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రమే బిజెపి నైజం రాష్ట్ర ప్రజలకే కాదు దేశం మొత్తానికి తెలిసింది అన్నారు. రాష్ట్రం నుంచి అఖిలపక్షంగా వచ్చి రాష్ట్రపతిని ప్రధానమంత్రిని కలుస్తామని పదేపదే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసిన కేంద్ర నుంచి అనుమతి ఇవ్వలేదు అని డిప్యూటీ సీఎం వివరించారు. బీసీలకు ఇచ్చిన హామీని తూచా తప్పక పాటించేందుకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టి అన్ని పార్టీలను ఆహ్వానించగా దేశంలోని ఇతర పార్టీలన్నీ మద్దతు తెలియజేయగా కేవలం బిజెపి ఎందుకు అడ్డుపడుతుందని ప్రశ్నించారు. హైకోర్టు, సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసును గెలిచేందుకు దేశంలో అనుభవిజ్ఞులైన అభిషేక్ మను సింగ్వి, రవి వర్మ వంటి న్యాయ కోవిదులను కాంగ్రెస్ ప్రభుత్వం నియమించి కొట్లాడిన సంగతి దేశ ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈనెల 18న రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా జరుగుతున్న బీసీ బంద్ నిరసన కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని డిప్యూటీ సీఎం సీఎం తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర బిజెపి విభాగం అధ్యక్షుడు రామచంద్ర రావులు ప్రధాని మోడీ, రాష్ట్రపతి వద్ద బీసీ బిల్లు ఆమోదం కోసం సమయం తీసుకోండి, నాయకత్వం వహించండి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్రం నుంచి అఖిలపక్ష పార్టీలు బిజెపి నాయకత్వంలో ఢిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము. మేము అడిగితే కేంద్ర పెద్దలు సమయం ఇవ్వడం లేదు అని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి చిత్తశుద్ధి తో ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కాపీ రాగానే బీసీల రిజర్వేషన్ అంశంపై చర్చించి ఈనెల 23న జరగనున్న క్యాబినెట్ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుంటాం అని వివరించారు.



# ఉద్యాన పంటలతో అధిక ఆదాయం



**ఖమ్మం టౌన్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** వ్యవసాయ పంటలతో నష్టపోతున్న రైతులు ఉద్యాన పంటలు సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి.మధుసూదన్ తెలిపారు. వెంసూర్ మండలంలోని రాయుడుపాలెం గ్రామంలోని రైతు కలపాల శ్రీనివాసరావు నిమ్మ తోటను సత్తుపల్లి ఉద్యాన అధికారి శ్రావణితో కలసి పరిశీలించారు. చీడ-పీడల నివారణ, తోట యాజమాన్యం గురించి రైతులతో మాట్లాడారు. అదే విధంగా సత్తుపల్లి మండలం లో సూరిసెట్టి సూర్యనారాయణ అని కూరగాయలు పండించే రైతు క్షేత్రం పరిశీలించి, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన లో భాగంగా సిమెంట్ పోల్స్ వేసి తీగ పంటల సాగు లాభదాయకం అని ఎకరాకు లక్ష వరకు సబ్సిడీ పొందవచ్చునని తెలిపారు. ఆయిల్ పామ్ మరియు డ్రిప్ రాయితీలను వినియోగించుకోవాలని రైతులను కోరినారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి శ్రావణి మరియు రైతులు పాల్గొన్నారు.

# ఉద్యాన అధికారి ఆకుల వేణు కి పురస్కారం..



**ఖమ్మం టౌన్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** "పద్మశ్రీ ఐ.వి సుబ్బారావు రైతు నేస్తం పురస్కారానికి" నిష్ణాతులను ఎంపిక చేయడానికి ఏర్పాటు చేసిన కమిటి "విస్తరణ విభాగంలో" మిమ్ములను ఎంపిక చేసిందని తెలియచేయడానికి సంతోషిస్తున్నాము మరియు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాము%ొ% ఈ పురస్కారాల కార్యక్రమం అక్టోబర్ 26, 2025న హైదరాబాద్ లో శంషాబాద్ దగ్గరలో ఉన్న స్వర్ణభారత్ ట్రస్ట్ లో ఉదయం 11 గంటలకు రైతు నేస్తం మరియు ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పాల్గొని ఈ పురస్కారం అందచేస్తారు. కావున మీరు తప్పకుండా విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ పురస్కారాన్ని అందుకోవలసిందిగా కోరుతున్నామని యడ్లపల్లి వెంకటేశ్వరరావు రైతు నేస్తం 9490559999 మరియు ముప్పవరపు పౌండేషన్ తెలిపింది.

# చింతకాని మండలంలో కమల్ రాజు పర్యటన



**చింతకాని, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** చింతకాని మండలం లో జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం కోమట్ల గూడెం గ్రామంలో లక్ష్మారెడ్డి పరామర్శించటం జరిగింది పొద్దుటూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ తుళ్లూరు వెంకటేశ్వరరావు మనములు పంచ కట్టుడు వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు మంకెన రమేష్ బొడ్డు వెంకటరామయ్య గురజాల హనుమంతరావు వంకాయలపాటి వెంకన్న లచ్చయ్య పొనుగోటి రత్నాకర్ రావు స్వామినేని అప్పారావు గడ్డం శ్రీనివాసరావు చాట్ల భగవాన్ పాపిని రంగారావు వేముల నర్సయ్య టిఆర్ఎస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల జేఏసీ బంద్ కు జనసేన పార్టీ పూర్తి మద్దతు : ముమ్మారెడ్డి ప్రేమకుమార్



**కూకట్ పల్లి, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు నేడు జరగబోయే తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమం కూకట్పల్లి , శేలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో రాష్ట్ర సభ్యులు జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించే బంద్ కార్యక్రమానికి జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పూర్తి మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమకుమార్ నియోజకవర్గ జనసేన కార్యకర్తలు బంద్ లో పాల్గొని బీసీ సంఘాల కి మద్దతు ఇవ్వాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్ప రాకేష్, కెవి శివరాం , జనసేన నాయకులు కొల్ల శంకర్, వేముల మహేష్, కలిగినీడీ ప్రసాద్ , పోలేబోయిన శ్రీనివాస్ పులగం సుబ్బు తదితరులు పాల్గొని మద్దతు తెలుపడం జరిగింది.

# లక్ష్మి బాలాజీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో హెచ్ పి గ్యాస్ సేఫ్టీ,విజిలెన్స్ అవగాహనవారం



**జాఫర్గఢ్, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఉప్పుగల్ గ్రామం లో నిర్వహించడం జరిగింది.హెచ్ పి గ్యాస్ సౌత్ సెంట్రల్ జోన్ ఆఫీసర్ డి.జి.యం సునీల్ కూమర్ మరే మరియు వరంగల్ సేల్స్ ఏరియా మేనేజర్ అమర్త్యా దాస్ పాల్గొని గ్యాస్ ని ఎలా వాడాలి, ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసారు.ఏదైన ప్రమాదం జరిగితే ఏ నెంబర్ కి ఫోన చేయాలి అని సూచించారు. లక్ష్మి బాలాజీ గ్యాస్ ఏజెన్సీ డిస్టబ్యూటర్ జ్యోతిర్మయి,రమేష్ లు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న గ్రామస్తులకు అదేవిదంగా మహిళలకు గ్యాస్ ఏ పద్ధతిలో వెలిగించాలి అని మహిళతో వెలిగించడం జరిగింది.గ్యాస్ పై వంట చేసినప్పుడు ఫైర్ ప్రూఫ్ అప్రన్ ని ధరించాలి అని సూచించారు.జాగ్రత్తలు చెప్తూ,గ్యాస్ లికేజి జరిగినప్పుడు ఎట్టి పరిస్థితి లో అగ్గిపుల్ల ని వెలిగించడం గాని చీకటి గా ఉందని స్విచ్ ని ఆన్ గాని ఆఫ్ గాని చేయకూడదు అని సూచించారు.గ్యాస్ లికేజి జరిగినప్పుడు లీక్ అవుతున్న గ్యాస్ ని ఇంట్లో లేకుండా బయట ఆవరణం లో పెట్టాలని సూచించారు.ఇలాంటి జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉంటాయి అని క్లుప్తంగా వివరించండం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పూజారి సమ్మయ్య,గ్రామ ప్రజలు మహిళలు,హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా ముక్క యుగేందర్



**హన్మకొండ, 17 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఎన్ఎస్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా ముక్క యుగేందర్ ను నియమించినట్లు ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ తెలిపారు. శుక్రవారం యుగేందర్ పూర్వపు కన్వీనర్ ప్రసన్నకుమార్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని, ఉత్సాహంగా రానున్న రోజుల్లో భూపాలపల్లి జిల్లాలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషిస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్, వరంగల్ జిల్లా కన్వీనర్ రాంబాబు, జనగాం జిల్లా కన్వీనర్ జంబు, ములుగు జిల్లా కన్వీనర్ ప్రసన్నకుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.